# కర్నూలు | నంద్యాల వార్త

18 జూలై 2025 శుక్రవారం పేజీలు 4


## కెసి 16బ్లాక్‌కు జలహారతి ఇచ్చిన.. భూమా అఖిలప్రియ



**నంద్యాల, జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి**

ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడముతో గత వారం శ్రీశైలం నుండి ముఖ్యమంత్రి దిగువన ఉన్న కెసి ఇతరవాటిని నీటికి విడుదల చేయడముతో గురువారము అళ్లగడ్డ యంయల్ఎ భూమా అఖిలప్రియ కెసి 16 బ్లాక్ వద్ద గంగమ్మకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాయలసీమ ను రతనాల సీమగా తీర్చిదిద్దుతానిన చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ మన్నారు. ఎన్డిఎ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు రైతులు బాగుండాలని వార కోసం సకాలంలో నీటిని అందించేలా గా చేస్తున్నారని తెలిపారు. ఎవరో చంద్రబాబు నాయకుడు వస్తే వర్షాలు పడవు అని మాట్లాడారు ఇప్పుడు సకాలంలో వర్షాలు పడటమే కాకుండా రైతులందరికి చివరిఅయకట్టు వరకు నీటిని అందిస్తున్న ప్రభుత్వం ఎన్డిఎ కూటమి ప్రభుత్వం అని తెలిపారు. కెపి కెనాలన తెలుగు గంగ యస్అర్‌బిసి ప్రతి ఒక్క కాలువలు నీటితో నిండుగా ఉన్నాయని అదికారులందరూ అప్రమత్తంగా ఉండి రైతులకు నీరు వెళ్లెలాగా చూడాలని ఒక్కడైతే మీకు స్టాఫ్ తక్కువగా ఉంటే ఉన్నతాదికారులకు చెప్పి చెపించుకోవాలని అదికారులకు సూచించారు. అళ్లగడ్డ తాలూక ఇప్పుడు ఎక్కువగా మినుము వేవారని నీరు ఉన్నపుడే ప్రతి ఒక్క రైతు సద్దినియోగముచేసుకోవాలని రెండవ పంటేమి వేయాలని డబ్యుయుఎ చైర్మన్‌లు నీటి సంఘాలనాయకులు అగ్రికల్చర్ అదికారులతో మీటింగు ఏర్పాటుచేసుకుని రైతులకు తెలియ చేస్తాని చెప్పారు. ఏ రైతు కూడా నీరు అందక నష్టపోకూడదని అమె చెప్పారు.

## కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**కర్నూలు జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి**

కర్నూలు ఎయిర్పోర్ట్ లో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారికి ప్రజా ప్రతినిధులు, అధి కారులు ఘనంగా స్వాగతం పలికారు... నంద్యాల జిల్లా మల్యాల పంపింగ్ స్టేషన్ నుండి రాయలసీమ జిల్లా లకు కృష్ణా జలాలను విడుదల కార్యక్రమానికి వెళ్లేందుకు జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి మ. 12.37 నిమిషాలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు.. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి వర్యులు గారికి ఘనంగా స్వాగతం పలికారు.. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయనాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎంఎల్ఏ శ్యామ్ బాబు, ఎమ్ఎల్ సి బిటి నాయుడు, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కురువ సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, శితిదిలీ చైర్మన్ రమణ, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, మాజీ ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంఎల్ సి ఇక్బాల్, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర తదితరులు ఉన్నారు..



## అనుకున్నది సాధించే వరకు.. నిద్ర పోను..!

- సీమకు నీళ్ళు ఇవ్వడంతో వచ్చే ఆనందం జీవితంలో మరిచిపోలేను
- నేను యజ్ఞం చేస్తున్నాను రాక్షసులు అడ్డు పడుతున్నారు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**నందికొట్కూరు,జూలై 17,ప్రభాతవార్త:**





నేను కూడా రాయలసీమలో పుట్టాను, సీమ రైతుల కష్టాలు, ఇక్కడి కరువు పరిస్థితులు నాకు తెలుసునని నేను రాష్ట్రం కోసం యజ్ఞం చేస్తున్నాని అయితే కొన్ని రాక్షసులు అడ్డుపడుతున్నారని అయిన నేను అనుకున్నది సాధించేంత వరకు నిద్ర పోనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబూయుడు అన్నారు. గురువారం హాంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలేందకు ఆయన హాజరయ్యారు. అనం తరం జరగిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతు రాయల సీమకు నీళ్ళిచ్చిన తరువాతనే చెన్నైకు నీరు ఇస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్.టి.ఆర్. 554 కిలో మీటర్ల మేర హాంద్రీనీవా కాల్వలను విస్తరించడం అసాధ్యమన్నారని, రూ.3890 కోట్లు కేటాయించి కేవలం వంద రోజులలోనే విస్తరణ పనులు పూర్తి చేసి ఫేజ్-1కు నీరు ఇచ్చామని, త్వరలో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించాలంటే నీటి సౌకర్యం ఉండాలని కియా వాళ్ళు అడిగిన వెంటనే గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేసి పరిశ్రమ వచ్చేలా చేశామని, దాదాపు ఆరు లక్షల ఎరాలకు పైగా నాగునీరు, 33లక్షల మందికి...


• వివరాలు 2లో




### హాంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలిన సి.ఎం...

మల్యాల హెచ్ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రులు, ఎం.పి. ఎమ్మెల్యే, అధికారులు ఘన స్వాగతం పలికారు. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన చాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సి.ఎం. తిలకించగా ప్రాజెక్టుకు సంభంధించిన పలు అంశాలు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్రోక్తకంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి పంపింగ్ స్టేషన్‌లో స్విచ్ ఆన్ చేసి మూడు పంపుల ద్వారా శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. అనంతరం హాంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి హార్షధ్వనాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు ఎన్ఎం.డి.ఫరూర్, ఎం.పి. బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, జలవనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్‌బాష, నాగరాజు, టీజీపి ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ఈఈలు, డిఈలు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీకి అంత మెజార్టీ ఎందుకు ఇచ్చారు..

### - పార్టీ కార్యకర్తలే మీడియా ప్రతినిధులుగా పని చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**మద్దికెర, జూలై17, ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన మద్దికెరలో గురువారం జరిగిన బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను ఈ మండలం ఎందుకు టీడీపీకి అంత పెద్ద మెజార్టీ ఇవ్వడం జరిగిందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలానికి తాగునీరు, రోడ్లు తదితర సమస్యలు తీర్చేది వైసీపీ పార్టీ అని, అలాంటి పార్టీకి అన్యాయం చేయడం దారుణమన్నారు. ఇప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరిని గుర్తిస్తామన్నారు. కార్యకర్తలే మీడియా మిత్రులుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జునయాదవ్, జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రేలంపాడు వెంకటేశ్వర్లు, బండారు అంజి, బత్తిని హరిప్రసాద్, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని సీఎంకు వినతి

### - సీఎంను కలిసి విన్నవించిన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి

**మంత్రాలయం, జూలై17, ప్రభాతవార్త;**



ధ్వంసమైన గురు రాఘవేంద్ర లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టి పున: ప్రారంభించిన నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని కలిసి కోరినట్లు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం నంద్యాల జిల్లా హంద్రీనీవా నీటిని విడుదల చేసేందుకు సీఎం రాగా కర్నూలు విమానాశ్రయంలో సీఎంను కలిసి సమస్యను విన్నవించడం జరిగిందన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆ సామగ్రిని బాగు చేయించే బాధ్యత తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారాని చెప్పారు.

## ఆలూరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంకు వినతి

### - సీఎంను కలిసిన రాష్ట్ర టీడీపీ మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి



**ఆలూరు, జూలై17, ప్రభాతవార్త;**

కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని గురువారం ఆలూరు మాజీ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం శివప్రసాద్ సతీమణి, టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి కలిశారు. ఆలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఆమె సీఎంకు వివరించారు. ఆలూరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న వేదావతి, నగరడోణ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

## మంత్రి బిసి స్వాగతం పలికిన గిత్తా జయసూర్య

**నంద్యాల, జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టు బడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి నందికోట్కూరకు రాగనే అయన ఎమ్మెయల్ఎ గిత్తా జయసూర్య పుష్ప గుచ్ఛము అందించి స్వాగతము పలికారు.గురువారము రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నందికోట్కూరు వద్ద మల్యాల ఎత్తి పోతల పథకానికి జలమారతి ఇచ్చిఇ నీటిని హంద్రీనీవా, సేజలస్రవంతి పథకానికి నీటిని విడుదల చేయడానికి రావడము జరిగింది. దీనితో అకార్యక్రమములో పాల్గొరేందుకు వచ్చిన మంత్రి బిసి జనార్ధనరెడ్డి పుష్పగుచ్ఛము అందించి గిత్తా జయసూర్య స్వాగతము పలికారు. ఈసందర్భము ముఖ్యమంత్రి రావడానికి ఇంకా కాస్త అలశ్యము అవుతుంవడము అక్కడే ఉన్న ఎమ్మెయల్‌లు గౌరు,రితి, మాజీయంయ్ల్ఎ కోట్లుసుజాత,ఇతర టిడిపి నాయులతో వారి వారి నియోజక వర్గాలపై మాట మంతి మాట్లాడారు.

## ఆస్పరి మండలానికి త్రాగునీరు ఇచ్చే వరకు పోరాటం -ఎమ్మెల్యే

**ఆస్పరి, జూలై 17,ప్రభాతవార్త:**



ఆస్పరి మండలానికి త్రాగునీరు అంధించేంత వరకు పోరాటం ఆగదని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో అంబేద్కర్ సర్కిల్ వద్ద వైసిపి మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.. కార్యక్రమానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు,ఎంపిటిసీలు,జడ్పీటిసీలు,మహిళ లు పెద్ద ఎత్తున కాలి బిందెలతో నిరసన తెలిపి సి.ఎం.డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు.. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతు కర్నూలు జిల్లాలో ఆలూరు నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన మండలం ఆఆస్పరి అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి మూలింటి మారెప్ప ఆదోని మండలం నాగనాథనహళ్ళి నుండి ఆస్పరి వరకు ఫైప్‌లైన్ వేయడంతో నీళ్ళు వస్తున్నాయి. ఈ పైపులైన్‌కు ఆదోని మండలంలోని ఆరు గ్రామాలు అక్రమ కనెక్షన్లు తీసుకున్నారని దీఈంతో ఆస్పరికి 15 నుండి 20 రోజులకు ఒకసారి నీళుళ వస్తున్నాయన్నారు.ఆక్రమ కనెక్షన్లను తొలగించి ఆస్పరి మండలానికి తాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆస్పరి మండలంలోని జోహారాపురం గ్రామ సమీపంలోఎస్ఎస్ ట్యాంక్ ఏర్పాటు చేసి పత్తికొండ మండలం పందికోన రిజర్వాయర్ నుంచి పైపులైన్ వేసి ఆస్పరి మండలానికి తాగునీగి సమస్యను పరిష్కారిం చాలని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జోహారాపురం గ్రామ ప్రజలు గత్యంతరం లేక కుంటలోని ఒండ్రునీరు తాగుతున్నారన్నారు. మండలంలోని 33 గ్రామాలలో ఏ గ్రామానికి వెళ్ళిన తాగడానికి గుక్కెడు నీళ్ళు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు వస్తేనే భూగర్భ జలాలు పెరిగి త్రాగడానికి నీళ్ళు లేక పోతే చుట్టు ప్రక్కల కిలో మీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బోర్లదగ్గరఉ వెళ్ళి బిందెలతో నీరు తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నారని తెలిపారు. సి,ఎం.చంద్ర బాబునాయుడు సూపర్ సిక్స్ హామీలను ఎక్కడ అమలు చేశారని ఆయన ప్రశ్నించారు.తక్షణమే మండలంలోని నీటి సమస్యను పరిష్కారించక పోతే కలెక్టరేట్, జిల్లా పరిషత్ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీఈసి దొకబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహానంది, యూత్ వింగ్ జిల్లా కార్యదర్శి మసాల కప్రకాస్, సొసైటి మాజీ చైర్మన్ గోవర్ధన్,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలమా..ఎండాకాలమా..!

- వేసవిని తలపిస్తున్న వాతావరణం..
- జోరు వానలు కురువాల్సిన సమయంలో మండే ఎండలు..
- నాట్లు వేసిన రైతుల్లో ఆందోళన.. వేయాల్సిన వారిలో భయం..భయం..



"సకాలంలో రుతు పవనాలు వచ్చాయి.. దీంతో రైతుల కళ్లల్లో హర్షాతిరేకలు మొదలయ్యాయి.. దీంతో ముందస్తుగా వచ్చిన రుతుపవనాలతో పొలాలన్ని దున్నుకుని నాట్లు వేసారు.. వరుసగా వానలు వచ్చాయి.. వాతావరణం చల్లబడింది..రైతులు దుక్కుల పనుల్లో బిజిబిజి అయ్యారు.. ఇక వాతావరణంతమకు అనుకూలంగా ఉంటుందని, వానలు జోరుగా కురుస్తాయని భావించిన రైతన్నకు పట్టపగలే చుక్కలు కనిపించాయి.. కారణం ఏమిటంటే వర్షాలుపడాల్సిన సమయంలో ఎండలు రావడమే..ఇది వర్షాకాలమా.. లేక ఎండాకాలమా అంటూ రైతులు నిట్టూర్పులిడుస్తున్నారు"..

**కోసిగి, జూలై 17, ప్రభాతవార్త**

పొలాల్లో నాటు వేసారు.. నారు పైకి వచ్చింది.. వానలు పడితే తమ పొలాలు కళకళలాడుతాయని రైతులు భావించారు..ముఖ్యంగా నైరుతి పవనాలు ఊరిస్తున్నా అందుకు తగిన రీతిలో వానలు పడడం లేదు.. గత మూడు నాలుగు రోజులుగా ఎక్కడా చినుకు పడిన జాడ లేదు సరికదా ఎండ వేడిమి తారా స్థాయికి చేరింది.. ఉదయం నఉంచే ఎండ వేడిమి వేసవిని మించిదంచి కొడుతోంది.. రైతులకు మంచి పనుల రోజులు కానీ వాతావరణపరిస్థితి పైనే రైతు దిగాలు పడుతూ ఆకాశం వైపు చూస్తు న్నారు.. నీటివసతి ఉన్న ప్రాంతాల్లో నాట్లు వేసిన వారు ప్రకృతి సహకరించితే సరే లేదంటేఇబ్బంది పడతామని రైతులు చెబుతున్నారు.. ఇక వానలు పడాల్సిన సమయంలో ఎండలు మండుతుం డడంతో నాట్లు వేసిన రైతుల్లో ఆందోళన మొదలైంది..ఇంకా నాట్లు వేయాల్సిన వారిలో భయం..భయం పుట్టుకొస్తుంది..

**సకాలంలో రుతుపవనాలు వచ్చినా.. కురువని వానలు :** ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సకాలంలో రాష్ట్రంలో ప్రవేశించన నేపథ్యంలో ఎక్కువగా వానలు పడుతాయని రైతులు సంబరం పడ్డారు.. దీనికి తోడు ముందస్తు వచ్చిన వానలతో రైతులకు మంచి రోజుల వచ్చాయని మురిసిపోయారు.. అయితే వానలు ఊహించినంత స్థాయిలో కురవలేదు..అయినా రైతన్నలు సాహసంతో నాట్లు వేసారు..ఇక ఈ వర్షాకాలంలో అన్ని ప్రాంతాల్లో వానలు జోరుగా కురిసి ఊరు వాడా వరదమయంగా ఉండాల్సిన రోజుల్లో వేసవి తాపంతో జనం అల్లాడుతున్నారు.. నిండు కుండలుగా ఉండాల్సిన ప్రాజెక్టులకు జలకళ రాలేదని చెప్పవచ్చు..అయితేజిల్లాలో తుంగభద్ర నదికి మాత్రం గతంలో కంటే ముందే వరదొచ్చింది.. ఎగువస్థాయిలో భారీగా వర్షం కురువటం వల్ల తుంగభద్రలోకి నీరు చేరడంతో అధికారులు నీటిని కిందికి వదులుతున్నారు..

**ఎల్ఎల్‌సికి నీటి విడుదల:** కర్నూలు జిల్లాకు బంగారుతుల్యమైన తుంగభద్ర దిగువ కాలువకు నది నుండి నీరును వదిలారు.. దీంతో గురు వారం ఆంధ్ర సరిహద్దు అయినహాలహర్వి మండలానికి నీరు చేరుకున్నాయి.. ఈ కాలువ నీటితో ఆయకట్టు రైతులు సాగుకు సన్నిద్ధం అవుతుండగా బయలు భూములు కలిగిన రైతులు మాత్రం వర్షంపైనే ఆశలు పెట్టుకున్నారు.. అంతేకాక వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి..వర్షాకాలంలో ఇలా ఎండలు రావడం చూస్తుంటే తాము వేసిన పంటలు ఏమవుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు..

## డాక్టర్ కె వి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో .. ఘనంగా జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాం

**కర్నూల్ విద్య జూలై 17 ప్రభాతవార్త :**

స్థానిక డాక్టర్ కెవి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి సుబ్బారెడ్డి కళాశాల చైర్మన్ లయన్ కేవీ సుబ్బారెడ్డి పాల్గొని కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ డిప్లమా చదవడానికి మా కాలేజీ ని ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలిటెక్నిక్ కోర్స్ అయిపోయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని అలాగే ప్రతి విద్యార్థి 100 హాజరు శాతం కలిగి ఉండాలని చెప్పారు కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి ఎస్. విజయ లక్ష్మమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాంగణంలో సరైన క్రమశిక్షణతో ఉండి మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను పొంది అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని, పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉజ్వల భవిష్యత్తు కోసం సిద్ధమవ్వాలి" అన్నారు. విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల గమనిక, పరిశ్రమలలో అవకాశాలు, నైతిక విలువలు, మరియు కాలేజీ నియమ నిబంధనలపై వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కన్నా కుమార్ డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ , సి ఎస్ సి . హెచ్ ఓ డి ఉమామహేశ్వరి, ఇసీఇ హెచ్ ఓ డి విజయ్ కుమార్, త్రిబుల్ ఇ హెచ్ ఓ డి శివరాం, సివిల్ హెచ్ ఓ డి భార్గవ, మెకానికల్ హెచ్ ఓ డి అన్వేష్ , డిప్లమా కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం వైసీపీకి కనబడవా..!?

: కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం.. : వైసీపీ నాయకులు సిద్ధమా...?

: ఎం ఎల్ ఎ విరూపాక్షి కి సవాల్ విసిరిన కూటమి నాయకులు..!

**హుళగుంద , జూలై17, ప్రభాతవార్త;**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి,ప్రజా సంక్షేమం ఎం ఎల్ ఎ విరూపాక్షి కి,వైసీపీ నాయకులకు కనబడవా అని కూటమి నాయకులు మండిపడ్డారు.కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధం....వైసీపీ నాయకులు సిద్ధమా...? అని సవాల్ విసిరారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే వృద్ధాప్య పెన్షన్లు 3000 రూపాయల నుండి 4000/రూపాయలకు, వికలాంగుల పెన్షన్లు 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు.దీపం పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని అన్నారు.పేదల కడుపు నింపేందుకు 5 రుపాయలకే నాణ్యమైన భోజనం అందించే అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభించామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సి ద్వారా 16431 పోస్టులు ప్రకటించి డీఎస్సీ పరీక్షలు



విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాణ్యమైన సన్నబియ్యంలో ఇంటర్ విద్యారులకు కూడా మధ్యాహ్నం భోజన పథకం అందిస్తున్నామని అన్నారు. వైసిపి పాలనలో బడికి వెళ్లే పిల్లలకు ఒకరికే అమ్మ ఒడి పథకం అందిస్తే, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలున్నా పార్టీలకతీతంగా అందరికీ తల్లికి వందనం పథకం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హోలగుంద మండల పరిధిలో హున్నూర్ క్యాంపు గ్రామానికి 5.74 కోట్ల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణం పూర్తిచేశామన్నారు.అదేవిధంగా చిన్నహ్యాట గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. గ్రామాల్లో దాదాపు 11వేల కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే అని అన్నారు.వైసీపీ పాలనలో హోలగుంద ధనాపురం రోడ్డు కు నాలుగు సార్లు భూమి పూజ చేసి పనులు ప్రారంభించకుండా రోడ్డు నిర్మాణ పనులను అర్థాంతరంగా ఆపేశారని మండిపడ్డారు.ఇప్పుడు కుంటిమి ప్రభుత్వంపై విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు.హోలగుంద ధనాపురం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే రోడ్డు నిర్మాణపుణులు ప్రారంభమవుతాయని తెలిపారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే ఇన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.వైసీపీ పాలనలో ఒక్క రోడ్డు నిర్మాణం అయినా చేపట్టారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పంపాపతి, సీనియర్ నాయకులు దిడ్డి వెంకటేష్,ఎర్రి స్వామి, టిడిపి మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్,మోయిన్,జాకీర్,అబ్దుల్ రహిమాన్,తిప్పన్న,వీరన్న గౌడ,జమాపుర బసవ, దిడ్డి నాగప్ప,చిన్న మల్లయ్య,ఆంజనేయులు, లక్ష్మన్న,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుకున్నది సాధించే వరకు.. నిద్ర పోను..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. ఒక్క చాన్స్ ఇవ్వండి అంటే ప్రజలు(మీరు) ఏమార్చారు. అవకాశం ఇచ్చారు అయిదేళ్ళు అరాచకాలు, దోపిడీలు, కేసులు పెట్టి వేధించడమే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని, ప్రాజెక్టులకు ఒక పైసా కూడ పెట్టలేదన్నారు. కుప్పంలో హైడ్రామా చేశారని కాల్వలో నీళ్ళులేవు ట్యాంకర్లతో తెచ్చి దమ్మిగేట్లు ఏర్పాటు చేశారని సి.ఎం.ఎద్దేవ చేశారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్ళను తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్ళేందుకు అవకాశం ఉందని దేవుళ్ళను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇద్దామని అదే ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఢిల్లీ రెండు రాస్ట్రా మధ్య నీటి సమస్యలపై చర్చజరిగిందని సి.యం తెలిపారు. ఎవరు ఏమన్న రాస్ట్రాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, ఎన్.ఎం.డి.ఫరూక్, పయ్యావుల కేశవ్, ఎం.పి.బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, టిడిపి సీనియర నాయకుడు మాండ్ర శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలి

**కొత్తపల్లె, జూలై 17, ప్రభాతవార్తః**



ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని వెలు ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్త పల్లె వెలుగు కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న సుశీలకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉదో య్గులుగా పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని ఉద్యోగంలో చేరిన ప్రతిఒక్కరికి ఉదో య్గ జీవితంలో బదిలీలు సర్వసాధారణం అన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పం ఉండాలన్నారు. గత కొంత కాలం నుండి మండలంలో పనిచేస్తున్న సీసీలు ముర్తుజా, మదన కుమారిలు బదిలీకావడం బాధకరం అన్నారు. బదిలీపై వెళ్తున ్న సీసీలకు పలువురు శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సీసీలు రమణ, రత్నకుమారి, పుల్లయ్య, శివుడు, రామకృష్ణ, మండల ఐక్యసంఘం సెక్రెటరీ తిరుపతమ్మ, అయా గ్రామాల బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**వెలుగోడు, జూలై17, ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్య దశలో మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను నశనం చేసుకోవద్దని బండిఅత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ అన్నారు. గురవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మాదక ద్రవ్యాలకు విద్యార్థుల గురికాకుండా ఉండాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలైనటువంటి సిగరెట్లు, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. దీనిని అలవాటు చేసుకుంటే తమ జీవితాలు నాశనమై భవిష్యత్తు అంధకారమౌతుందన్నారు. ఇలాంటి మాదక ద్రవ్యాలకు మీరు దూరంగా ఉంటూ మీ స్నేహితులను కూడా దూరంగా ఉంటేట్లు ప్రతి చూడాలన్నారు. ఈ మత్తు పదార్థలకు ఎవరైన ప్రేరేపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని , సమాచారం చెప్పిన వారి పేరు గౌప్యంగా ఉంచి వారి శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, శివలింగం, ప్రసాద్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

**వెలుగోడు, జూలై17, ప్రభాతవార్త :**

పదవ తరగతి పూర్తి చేసుకున్న, పదవ తరగతి వెళ్ళి వయస్సు గల విద్యార్థులకు ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వేంపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రఫీక్ అహమ్మద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాములపాడు, వెలుగోడు మండలంలోని విద్యార్థులకు ఓపెన్ పదవ, ఇంటర్ అడ్మిషన్లు చేసుకోవడానికి తమ పాఠశాలకు అధికారులు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అడ్మిషన్లు జూన్ 12 వతేది నుండి మొదులైయ్యాయని అన్‌లైన్ యందు జూలై 30వతేది వరకు ఫీజు కట్టుకొనే చివరి తేది జూలై 31వతేది, రూ.200లు అపరాధరుసుంతో అగష్టు 15వతేది వరకు ఉందన్నారు. అసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాల కోసం పాఠశాల యందు సంప్రదించాలన్నారు.

## రైతుసేవా కేంద్ర్రాల్లో,సహకార సంఘాల్లో యూరియా అందుబాటులో ఉంది-ఏడీఏ.ఏవో

**గోనెగండ్ల, జూలై 17, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని రైతుసేవా కేంద్రాల్లో,హెచ్ కైరవాడి సహకార సంఘాలోని యూరియా ఎరువులు అందుబాటులో ఉంచామని కావలసిన రైతులు ఆయా గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో యూరియాను తీసుకోవచ్చుని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.మహమ్మద్ ఖద్రీ,గోనెగండ్ల మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాలకు 2400 యూరియా బస్తాలు,రైతుసేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని తెలిపారు.అలాగే హెచ్ కైరవాడి సహకార సంఘనికి 1500 బస్తాలు యూరియా వచ్చాయని తెలిపారు.రైతు ఎవ్వరు ఆందోళన చెదవలసిన అవసరం లేదని వారు తెలిపారు.

## చెత్తతోనే సంపద సృష్టించాలి పంచాయతీ ఆదాయం పెంచాలి

**గోనెగండ్ల, జూలై 17, ప్రభాతవార్త :**



డివిజన్‌లోని ప్రతి గ్రామా పంచాయతీ అధికారులు చెత్తతోనే సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకొని పంచాయతీల ఆదాయం పెంచాలని ఆదోని డివిజన్ డీఎల్‌పీవో తిమ్మక్క అన్నారు.గురువారం గోనెగండ్ల పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో 5నుంచి 10 మంది గ్రామస్థులకు చెత్త సేకరణ మీ గ్రామంలో సక్రమంగా జరుగుతున్నాదా లేదా అని వివరణ కోరుతూ విజయవాడ నుంచి ఫోన్‌లు వస్తాయి వాటిని రిసీవ్ చేసుకొని మీగ్రామంలో ఎలా జరగుతుంటే అలా సమాదానం చెప్పాలని కోరారు.సేకరించిన చెత్త ద్వార వానపాములతో సేంద్రియ ఎరువులు తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నారని తెలిపారు.కావున రైతులు తమ పొలాలకు సేంద్రియ ఎరువులు కోసం గ్రామ చెత్తసంపద కేంద్రం దగ్గర సంప్రదించాలని కోరారు.స్వర్ణపంచాయతీ కార్యక్రమంలో బాగంగా ప్యూరిఫీకేష్ సక్రమంగా జరిగింది లేదా అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు.ప్రజలలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నందవరం ఈవోఆర్‌డీ సందీప్,మేజర్ సర్పంచ్ హైమావతి,కార్యదర్శి సతీష్,పంచాయతీ సిబ్బంది మలాంగ్‌బాషా,సుభాన్,అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడిని కలిసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్

– దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి

**దేవనకొండ, జూలై17, ప్రభాతవార్త;**




కర్నూలు జిల్లా ఓర్వకల్ విమానాశ్రయానికి వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని గురువారం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యలపై సీఎంకు వివరించారు. దేవనకొండ మండలంలోని పి.కోటకొండ క్రాస్ రోడ్డు నుంచి బేతపల్లి రోడ్డు, కప్పట్రాళ్ల క్రాస్ రోడ్డు, గాజులదిన్నె ప్రాజెక్టు అధ్వాన రోడ్ల పరిస్థితిపై తెలియజేశారు. రోడ్ల మరమ్మతులకు నిధులను మంజూరు చేయాలని విన్నవించారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని కప్పట్రాళ్ల బొజ్జమ్మ తెలిపారు.

## మండలంలో యూరియా కొరత రానివ్వం

– ఏఓ ఉషారాణి – రైతుసేవా కేంద్రాలకు యూరియా సరఫరా

**దేవనకొండ, జూలై17, ప్రభాతవార్త;**



మండలంలో యూరియా కొరత రానివ్వమని ఏఓ ఉషారాణి తెలిపారు. ఈ మేరకు గురువారం మండలంలోని పొట్లపాడు రైతు సేవా కేంద్రానికి 600 బస్తాలు, ఐరన్‌బండ రైతుసేవా కేంద్రానికి 600 బస్తాలు, జిల్లెడబుడకల రైతుసేవా కేంద్రానికి 300 బస్తాల యూరియాను సరఫరా చేసినట్లు ఆమె తెలిపారు. యూరియా కావాలి ్సన రైతులు రైతుసేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## దివ్యాంగుని భూమిపై కన్నేసిన అక్రమదారులు

: న్యాయం చేయించాలని మీడియా ముందు బోరున విలపించిన దివ్యాంగుడు

: కలెక్టరు, యస్‌పి న్యాయం చేయాలి

**నంద్యాల, జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల జిల్లాలో రోజుకు ఒక చోట పేదలకు, అనార్థులకు, నోరుమెతక ఉన్న వారికి అన్యాయం జరుగుతునే ఉంది. పేదవాడి భూమిపై అక్రమాదారులుకు, కబ్జాదారుకలు కన్ను పడిందో ఎలాగో నయానో, భయానో దానిని అక్రమించడము పరిపాటి అయింది. అలాంటిసంఘటన రుద్రవరము మండలంలో ఏకంగా ఒక దివ్యాంగుని భూమిపైనే అక్రమార్కులు కన్నేశారు.దీనితో న్యాయం చేయించాలని గురువారము మీడియాముందు దివ్యాంగుడు బోరున విలపించారు. నంద్యాల జిల్లాలోని అళ్లగడ్డ నియోజక వర్గంలోని చిన్నకంబలూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడుసుదాకరు భూమిని అక్రదారులు అక్రమించుకోవాని చూస్తున్నారని నాభూమిని కాపాడాని జిల్లా కలెక్టరు, జిల్లా యస్‌పిని ప్రాదేయ పడుతున్నాడు. ఈ నెల 18వ తేదిన తనభూమిని స్వాదీనము చేసుకునేందుకు అదికారులు నోటీసులు ఇచ్చారని వేడుకున్నారు. రుద్రవరము మండలంలోని చిన్న కంబలూరు గ్రామానికి చెందిన సుదాకరు తన బాదని వినిపిస్తురాష్ట్ర ప్రభుత్వం 2006 తనకు డికెట్ పట్టా భూమిని 3 ఎకరాలుఇచ్చిందన్నారు. కొందరు అక్రమార్కులు నాభూమిని కొట్టేయాలని చూస్తున్నారని విలపించారు. గతంలో నంద్యాల అర్డిఓగా పని చేసిన మావి లత వద్దకు వెల్లి తమ వద్ద ఉన్న పూర్తి అదారాలు చూపించడముతో విచారణ చేసి ఈ భూమి పసై హక్కులు ఎవరికి లేవని సుదాకరకే చెందుతాయని ప్రొసిండింగ్ ఇచ్చారని నేటికి తన వద్ద ఉన్న అదారాలను మీడియాకు చూపించారు. నా భూమిపై కన్నేసిన బోయచంద్రుడు తండ్రి చెన్నప్ప వైఫ్ నారాయణ బార్య కొమ్మమాదవి ,నడిపిరామాంజనేయులు బార్య నడిపి పుశేనమ్మ బాలపుశేనమ్మ వరలక్ష్మమ్మ పెద్ద రామాంజనేయులు అనే ఈ ఐదుగురు నేను పొలం దగ్గరికి వెల్లితే చంపుతాము అని దౌర్జన్యము చేస్తున్నారు. పది సంవత్సరాల నుండి దివ్యాంగుడనైన నా మీద దాడి చేస్తూ నానా దుర్బషలాడుతూ శారీకరముగా మానశికముగా హింసిస్తున్నారని విలపించారు. నారాయణ, బాలఅంజనేయులు,నడిపి అంజనేయులు రామచంద్రయ్య,చంద్రుడు అప్పట్లో సీవిల్‌కోర్టులో కేసువేశారన్నారు. కోర్టుకు తమ వద్దఉన్న అదారాలు చూపించామన్నారు. కోర్టుకు వారు రాకపోవడముతో డిస్మిస్ చేశారని చెప్పారు. అర్ఓఅర్ కేసులో 20సార్లు నోటీసులు ఇచ్చారు. కానీ రెవెన్యు అదికారులు కాలయాపన చేశారని అరోపించారు. అక్రమదారులు 2004లో మాకు పట్టాలు వచ్చాయని చెబుతున్నారు.కానీ గతంలో అర్డిఓ విచారణ సమయంలోపట్టాలు ఉన్నాయని ఎందుకు చెప్పలేదన్నారు. భూమికి సంబందించి పన్నులు కడుతున్నారనిఇతర పథకాలు పొందతున్నారని అన్నారు.వికలాంగునికి న్యాయం చేకుండా అక్రమదారులకు ఈ నెల 18వ తేదిన భూమిని స్వాదీనము చేస్తున్నామని నోటీసులు ఇచ్చారన్నారు.నాకుటుంబము నాశనము అవుతుంది.ముగ్గురు పిల్లలు ఉన్నారు.వికలాంగునికి జిల్లాకలెక్టరు జిల్లా యస్‌పి న్యాయం చేయాలనికోరారు. ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని అక్రమదారులకు అప్పగిస్తే తన కుటుంబము మొత్తం అత్మమత్యచేపసుకోవాల్సి వస్తుందని రోదించారు.

## సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం.

**ఆదోని రూరల్ జూలై 17 ప్రభాతవార్త.**



ఆదోని నియోజవర్గంలో సింగల్ విండో చైర్మన్, డైరెక్టర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆదోని టిడిపి మాజీ శాసనసభ్యులు, ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వ ర్యంలో మూడు సొసైటీ బ్యాంకు లో మదిరే సొసైటీ చైర్మన్గా దామోదర్ చౌదరి, డైరెక్టర్ ఇస్వి మగ్గం, సంగిపోగు లక్ష్మమ్మ, పెద్ద హరివాణం సొసైటీ చైర్మన్ గా ఆదిశేషిరెడ్డి, డైరెక్టర్ సయ్యద్ బాషా,గోవిందప్ప, పెద్ద పెద్ద తుంబలం సొసైటీ చైర్మన్ గా అన్వర్ భాష,డైరెక్టర్ గా శరణప్ప, బసన్న, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఉమాపతి నాయుడు మాట్లాడుతూ చైర్మన్ డైరెక్టుగా ప్రమాణ స్వీకారం చేసిన వాళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు, అలానే రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సొసైటీ బ్యాంకులు లోన్లు ఇప్పించేతట్టు ఇప్పుడు ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్ లకు డైరెక్టర్లకు తెలియజేస్తున్నాను, మీనాక్షి నాయుడు కి ఎలాంటి చెడ్డ పేరు తీసుకురాకుండా పనిచేయాలని ఆశిస్తున్నామని చెప్పారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి..!

: ఎల్ ఎల్ సి కాలువలో జల హారతి ఇచ్చిన నరవ రమాకాంత్ రెడ్డి..

**పెద్దకడబూరు, జూలై 17, ప్రభాతవార్త :**



చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా ఇరిగేషన్ అధికారులు పనిచేయాలని టిడిపి నేత డిస్ట్రిబ్యూటర్ 4 చైర్మన్ నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు తుంగభద్ర దిగువ కాలువ ఎల్ ఎల్ సి కి సాగునీరు విడుదల కావడంతో మండల కేంద్రమైన పెద్దకడు బూరులో గురువారం డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి జల హారతి ఇచ్చి కాలువ దగ్గర ప్రత్యేక పూజలు చేసి నీటికి స్వాగతం పలికారు. సాగునీటిని రైతులు తమ అవసరాలకు తగ్గట్టు వాడుకోవాలని అనవసరంగా నీటిని వృధా చేయకూడదని ప్రతి ఆయకట్టు రైతుకు సాగునీరు అందాలన్నారు ఈ సంవత్సరము వర్షాలు బాగా వచ్చాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు ఒకే పంటను సాగు చేయకుండా వేరే పంటలపై దృష్టి పెట్టాలన్నారు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందేలా వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలని కోరారు. రైతులకు నీళ్లు సక్రమంగా అందేలా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ డి ఈ నరేష్ తిని రామాంజనేయులు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు వీరేష్ గౌడ్ సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ మేస్త్రి ఓబులేష్ లస్కర్ ఆంజనేయ్య గులాం పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి

**ప్యాపిలి, జూలై 17, ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ప్యాపిలి ఎస్సై మధుసూదన్ కోరారు. మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామంలో గురువారం ప్రమాదాల వల్ల కలిగే అనర్థాలు, నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ పోలీసులకు తెలపాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు. చిన్న విషయాలకు ఘర్షణలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ప్యాపిలి నుంచి గుత్తి వైపు వెళ్లే ఆటోలు పోతుదొడ్డి గ్రామంలో వెళ్ళిపోతే బాగుంటుందని సూచించారు. అతి వేగం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకోవాలని సూచించారు. మట్కా, నాటుసారా, అక్రమమద్యం, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళి, శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మీనాక్షి నాయుడు

: పార్టీ అభివృద్ధికి పని చేయాలని సీఎం ఆదేశం

**చిప్పగిరి, జులై, 17, ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కర్నూలు పర్యటన వచ్చిన సందర్భంగా టిడిపి జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు కలిసి అభినందనలు తెలిపినట్లు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను ప్రజలకి తీసుకెళ్లి ప్రభుత్వ అభివృద్ధిని తెలియజేయాలని పేర్కొన్నట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గం లో అన్ని మండలాల్లో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఆశీస్సులతో పనిచేస్తారని మీనాక్షి నాయుడు విలేకరులకు తెలిపారు. చిప్పగిరి మండలంలో గ్రామాల్లో అభివృద్ధి కోసం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నట్లు కూడా పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కేజీబీవీ విద్యార్థినీలు ఎంపిక



**తుగ్గలి, జూలై 17,ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి ఆటియా పాటియా క్రీడా పోటీలకు తుగ్గలిలోని కస్తూరిభా గాందీ బాలికల పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థినీయులు ఎంపిక అయినట్లుగా పాఠశాల వ్యాయామోపాధ్యాయురాలు జయలక్ష్మి తెలిపారు. కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి ఆటాయా పాటియా క్రీడల్లో మూడవ స్థానం తుగ్గలి కస్తూరిబా గాంధీ విద్యార్థినీలు విజయం సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆత్య పత్య గేమ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీలను అభినంధించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిజేసిన వీఆర్వో



**మంత్రాలయం, జూలై17, ప్రభాతవార్త;**

మంత్రాలయం మండలం 52బసాపురం గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న హరిత ఇటీవల జరిగిన బదిలీల్లో డోన్ మండలం కొత్తపల్లికి బదిలీ అయ్యింది. ఈ మేరకు మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్ని రోజులపాటు అన్ని రకాల సహాయ సహకారాలు అందించినందుకు శాలువా కప్పిప పూలమాలలతో సన్మానించి, స్వీటు బాక్సును అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి.భీమారెడ్డి ఉన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం

**నంద్యాల, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధిః**




పేదలకు అన్నదానం చేయాలనే సంకల్పంతో ఓ ఉద్యోగి వృద్దులకు, వికలాంగులకు గురువారం తన కుమారుడు పెడిసెల అనిల్ జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనిల్ పిజిడిసిఏ చేసిన వ్యక్తి అనుకోని సంఘటనలో అకస్మాత్తుగా మృతిచెందడం జరిగింది. రెండవ ఏడాది జ్ఞాపకార్థం తండ్రి పెడిసెల సునీల్ ఫ్రాన్సిస్ తల్లి అన్నమ్మలు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో రేమా దేవాలయ నిర్వాహకులు జెస్సీ, మనిషతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు పేదలకు, రైల్వేస్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో ఉన్న వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. వృద్దులు ఆనందం వ్యక్తం చేయడం విశేషం.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**హుళగుంద, జూలై17, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని చిన్నహేట గ్రామంలో నందు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సాధారణ బదిలీల నిమిత్తం బదిలీ అయిన ఉపాధ్యాయులకు స్థానిక విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉంటూ ఎన్నో సేవలు అందించిన టీచర్ దొడ్డబసప్ప, గురు బసవరాజ్, రాజేశ్వరి బిటి.ఖలందర్, పాండురంగ నాగవేణి గంగమ్మ లను ప్రధానోపాధ్యాయులు ఏకే మారెప్ప, గ్రామస్తులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.గ్రామంలో చేసిన విద్యాభివృద్ధికి నిదర్శనంగా బదిలీపై వెళ్లిన చోట కూడా అలాగే కృషి చేయాలని గ్రామస్తులు కోరారు

## నేడు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు రాక

**మద్దికెర, జూలై17, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుక్రవారంనాడు రానున్నట్లు టీడీపీ పార్లీమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు గురువారం తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక బస్టాండు కూడలి నుంచి ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ - పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

– వెల్దుర్తిలో వైకాపా విస్తృతసాయి సమావేశం విజయవంతం..




**వెల్దుర్తి, జులై17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీగా ఉందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి (ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన) ఉన్న వైకాపా కార్యాలయంలో బుధవారం వెల్దుర్తి మండల వైకాపా విస్తృతస్థాయి సమావేశం మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమెతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్‌తో కలిసి స్కానర్‌తో ఉన్న పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ప్రజలందరు జగనన్న పాలనను గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రతినెల సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను నాటి జగనన్న ప్రభుత్వం విడుదల చేస్తుంటే నేడు తెదేపాలో తల్లికివందనం లబ్దిదారుల్లో కొంతమందికి పొలం లేని వారికి పొలం ఎక్కువగా ఉన్నట్లు, విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చాయనే నిబంధనలతో ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీల సభ్యులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రకటనలు చూస్తే మేము అందరికి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో ఇస్తున్నామంటున్నారని నేడు అందరికి ఇస్తే ప్రజల్లో ఎందుకింత వ్యతిరేకత ఉందని ఆమె ప్రశ్నించారు. క్యూఆర్ కోడ్‌తో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు పాలనలో జరిగిన మోసాలను వివరిస్తూ జగనన్న ప్రభుత్వంలో వచ్చిన సంక్షేమపథకాల గురించి తెలియజేయాలన్నారు. అనంతరం ప్రదీప్‌కుమార్‌రెడ్డి మాటాడుతూ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి రావడం తెదేపా వారి నైజం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేయడం వైకాపా ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వైకాపా మండల కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ దేవరాజ్, పత్తికొండ నియోజవకర్గ యూత్ లీడర్ నర్సింగ్ అశోక్ కుమార్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, నర్సాపురం క్రిష్ణారెడ్డి, చక్రపాణిరెడ్డి, శ్రీనివాసులు, ఖాసింసాహెబ్, మజీద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛైర్మెన్‌గా బొమ్మన రమాకాంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం

– వెల్దుర్తి పిఏసిఎస్ కార్యాలయంలో ప్రమాణస్వీకారోత్సవం.. ఛైర్మెన్, మెంబర్లకు ఘనసన్మానం.. – హాజరైన అధికారులు, పార్టీ శ్రేణులు..

**వెల్దుర్తి, జులై17, ప్రభాతవార్త:**



వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ) ఛైర్మెన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల సీనియర్ తెదేపా నాయకులు స్వర్గీయ బొమ్మన శివశంకర్‌రెడ్డి తనయులు తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి సొసైటీ కార్యాలయంలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. బొమ్మనశివశంకర్‌రెడ్డి స్వగృహం నుంచి బొమ్మన రమాకాంత్‌రెడ్డి జిల్లా, మండల తెదేపా నాయకులు, శివశంకర్‌రెడ్డి అభిమానులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి సొసైటీ కార్యాలయం చేరుకున్నారు. ప్రమాణస్వీకారానికి వచ్చిన కొత్త ఛైర్మెన్ బొమ్మన రమాకాంత్‌రెడ్డికి సొసైటీ సిఇఓ రామక్రిష్ణుడు, సిబ్బంది పూలబొకె ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. రమాకాంత్‌రెడ్డి ముందుగా తన తండ్రి బొమ్మన శివశంకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, బొమ్మన బాలవెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాయకులు విజయమోహన్‌రెడ్డి, బోయినపల్లి నర్సింగ్ కాంతారెడ్డి, మాజీ జడ్పీటిసి యల్.ఇ.సంజన్నగౌడ్, పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, టి.ఇ.బలరాం గౌడ్, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, సూదేపల్లి జయరాముడు, రామక్రిష్ణఆచారి, రామాంజనేయులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రమాణస్వీకారం చేసి రిజిష్టర్‌లో తొలి సంతకం చేశారు. సొసైటీ మెంబర్లుగా కోదండపాణి, వెంకటేశ్వర్లు సైతం ప్రమాణస్వీకారం చేశారు. ఛైర్మెన్, మెంబర్లను మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, పలువురు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన ఛైర్మెన్ మాట్లాడుతూ తనను సొసైటీ ఛైర్మెన్‌గా ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి నారాలోకేష్, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రైతులకు సంబంధించిన సంక్షేమపథకాలు, రుణాల పంపిణీ తదితర వాటిని రైతులకు అందేలా తనవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం సొసైటీ ఛైర్మెన్, మెంబర్లు, నాయకులతో కలిసి సొసైటీ నుంచి పాతబస్టాండ్‌కు ర్యాలీగా బయలుదేరారు. అక్కడ ఉన్న రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ విగ్రహానికి బొమ్మన రమాకాంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంట్రాక్టర్ యం.యల్లనాగిరెడ్డి, ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ యల్.ఇ.రమేష్‌గౌడ్, నాయకులు కొత్తూరు క్రిష్ణ, రామచంద్రనాయుడు, కలుగోట్ల రామక్రిష్ణ, తిరుమలేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, యం.బజారు, యన్.సుధాకర్, సనిమిరి మద్దయ్య, రాఘవేంద్రగౌడ్, రాంబాబు పాల్గొన్నారు.

# మంత్రి బిసి స్వాగతము పలికిన గిత్తా జయసూర్య

**నంద్యాల, జూలై 17, ప్రభాతవార్తప్రతినిధి:**



రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి నందికొట్కూరకు రాగనే అయన ఎమ్మెయల్ఎ గిత్తా జయసూర్య పుష్ప గుచ్చము అందించి స్వాగతము పలికారు. గురువారము రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు వద్ద మల్యాల ఎత్తిపోతల పథకానికి జలమారతి ఇచ్చిఇ నీటిని హంద్రినీవా, సేజలస్రవంతి పథకానికి నీటిని విడుదల చేయడానికి రావడము జరిగింది. దీనితో అకార్యక్రమములో పాల్గొరేందుకు వచ్చిన మంత్రి బిసి జనార్దనరెడ్డి పుష్పగుచ్చము అందించి గిత్తా జయసూర్య స్వాగతము పలికారు. ముఖ్యమంత్రి రావడానికి ఇంకా కాస్త అలశ్యము అవుతుంవడము అక్కడే ఉన్న ఎమ్మెయల్‌లు గౌరు, రితి, మాజీ యంయ్ల్ఎ కోట్లుసుజాత, వారి వారి నియోజక వర్గాలపై మాట మంతి మాట్లాడారు.

# ఈవోఆర్డీగా సుబ్బారావు బాధ్యతలు

**కొత్తపల్లె, జూలై 17, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన కొత్తపల్లి ఈవోఆర్డిగా కె సుబ్బారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గోస్పాడు మండలంలోని యాళ్లూరు మేజర్ గ్రామ పంచాయితీలో గ్రేడ్-1 పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తు పదోన్నతిపై ఈవోఆర్డిగా కొత్తపల్లి మండలానికి రావడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పంచాయితీ కార్యదర్శుల సహకారంతో అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తుమన్నారు. తాను ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరి సుమారు 20 సంవత్సరాలు హైస్కూల్ విద్యార్థులకు విద్యను అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయునిగా ఉంటూ గ్రూప్-2 పరీక్ష ఉత్తీర్ణత సాధించి గ్రేడ్-1 ఈవోగా మేజర్ పంచాయితీకి 2022లో నియమితులు కావడం జరిగిందన్నారు. పదోన్నతిపై మండలానికి ఈవోఆర్డిగా రావడం జరిగిందన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు

**చాగలమర్రి, జూలై 17, ప్రభాతవార్తః**



రాష్ట్రస్తాయి బేస్‌బాల్ పోటీల్లో స్థానిక శ్రీవాసవీ జూనియర్ కళాశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ ఈనెల 12 నుండి 14 వరకు శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీల్లో నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి బాలుర విభాగం నందు వసంత్, బాలికల విభాగంలో వైష్ణవి అత్యంత ప్రతిభ కనబరిచి ఫైనల్స్‌లో నంద్యాల జిల్లా జట్టును విజేతగా నిలిపారన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు బంగారు పతక విజేతలుగా నిలిచారన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు శ్రీవాసవీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ రమణ గుప్త, బడిగింజల రఘురాంలు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఓబులేసు, విశ్రాంత అధ్యాపకులు రామకృష్ణ, భగవాన్ శివరామిరెడ్డిలు అబినందించారు.


# జాబ్ మేళాలో 64 మందికి ఉద్యోగ అవకాశాలు

**కోడుమూరు, జులై 17, ప్రభాతవార్త ః** స్థానిక శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి జూనియర్ కళాశాల నుంచి ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి, యువకులకు కల్పిస్తున్న మేగా జాబ్ మేళాలకు ఇప్పటి వరకు 64 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోట్ల శేఖర్ తెలిపారు. కోట్ల కుటుంబ పెద్దల చొరవతో కళాశాలల్లో విద్యలో అగ్రమాణిగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఈ కళాశాలల్లో ఇక్కడి అధ్యాపక బృందం అందించే బోదనలకు ఏటా మంచి ఫలితాలు సాధిస్తోందన్నారు. ఈ ఏడాది తమ కళాశాలల్లో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ర్యాంకులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. విద్యార్థుల మంచి భవితకు పునాధిగా నిలవాలనే లక్ష్యంతో వారికి కావాల్సిన అన్ని రకాల వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. అంతే గాక ఈ కళాశాలల్లో ప్రతి ఏటా నిర్వహించే సాంఘిక సేవా కార్య క్రమాలతో విద్యార్థులను ఆ దిశగా వారిలో నైతిక భాద్యతలపై మెలుకువలను తీసుకొస్తున్నామన్నారు. ఇవే గాక క్రీడా రంగంలో కూడా ఇక్కడ రాణిస్తున్నారని, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాశాల విద్యార్థుల ప్రతిభా పాటవాలను ప్రదర్శించే విధంగా విద్యా బోధనలు అందిస్తున్నామన్నారు.

# ప్రతిఒక్కరు పరిశుభ్రత పాటించాలి

– టీడీపీ నాయకులు రఘునాథరెడ్డి

**మంత్రాలయం, జూలై17, ప్రభాతవార్త;**



ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని టీడీపీ ఇన్‌చార్జి సోదరులు రఘునాథ్‌రెడ్డి అన్నారు. మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసుకునే రెండు బక్కెట్లను గ్రామ ప్రజలకు ఆయన పంపిణీ చేశరు. ఆయన మాట్లాడుతూ గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలంటేప్రపతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు స్వచ్ఛతపై దృష్టి సారించి స్వచ్ఛాంధ్ర దిశగా పయనిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, బీజేపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డిలు బక్కెట్లను పంపిణీ చేశరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వేణుగోపాల్, శ్రీనివాసులు, విజయ్, బూదూరెడ్డి, కలంబాషా, ఉరుకుందు, భీమారెడ్డి పాల్గొన్నారు.

# కెసి 16బ్లాక్‌కు జలమారతి ఇచ్చిన భూమా అఖిలప్రియ

**నంద్యాల, జూలై 17, ప్రభాతవార్తప్రతినిధి :**



ఖరీఫ్ సీజన్ అరంభము కావడముతో గత వారం శ్రీశైలం నుండి ముఖ్యమంత్రి దిగువన ఉన్న కెసి ఇతరవాటిని నీటికి విడుదల చేయడముతో గురువారము అళ్లగడ్డ యంయల్ఎ భూమా అఖిలప్రియ కెసి 16 బ్లా వద్ద గంగమ్మకు జలమారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. అమె మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాయలసీమ ను రతనాల సీమగా తీర్చిదిద్దుతానిన చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ మన్నారు. ఎన్డిఎ ప్రభుత్వం చంద్రబాబునాయుడు రైతులు బాగుండాలని వార కోసం సకాలంలో నీటిని అందించేలా గా చేస్తున్నారని తెలిపారు. ఎవరో చంద్రబాబు నాయకుడు వస్తే వర్షాలు పడవు అని మాట్లాడారు ఇప్పుడు సకాలంలో వర్షాలు పడటమే కాకుండా రైతులందరికి చివరిఅయకట్టు వరకు నీటిని అందిస్తున్న ప్రభుత్వం ఎన్డిఎ కూటమి ప్రభుత్వం అని తెలిపారు. కెపి కెనాలన తెలుగు గంగ యస్‌అర్‌బిసి ప్రతి ఒక్క కాలువలు నీటితో నిండుగా ఉన్నాయని అదికారులందరూ అప్రమత్తంగా ఉండి రైతులకు నీరు వెళ్లెలాగా చూడాలని ఒక్కడైతే మీకు స్టాఫ్ తక్కువగా ఉంటే ఉన్నతాదికారులకు చెప్పి చెపించుకోవాలని అదికారులకు సూచించారు. అళ్లగడ్డ తాలూక ఇప్పుడు ఎక్కువగా మినుము వేవారని నీరు ఉన్నపుడే ప్రతి ఒక్క రైతు సద్దినియోగముచేసుకోవాలని రెండవ పంటేమి వేయాలని డబ్యుయుఎ చైర్మన్‌లు నీటి సంఘాలనాయకులు అగ్రికల్చర్ అదికారులతో మీటింగు ఏర్పాటుచేసుకుని రైతులకు తెలియ చేస్తాని చెప్పారు. ఏ రైతు కూడా నీరు అందక నష్టపోకూడదని అమె చెప్పారు.

# బన్నూరు రామలింగారెడ్డి

: అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

**వెలుగోడు, జూలై17, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేసీ కెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, అన్నారు. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు మండలంలోని సంతజూరు గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కూటమీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చి హామీలతో పాటు రాష్ట్ర అభివృద్ధి ప్రగతి బాటలో నడిపిస్తున్నారన్నారు. రానున్న కాలంలో మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. తెదేపా మండల అధ్యక్షులు ఎం నాగకృష్ణారెడ్డి, తిరుపాలు, తెదేపా నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి కష్టాలు

**గోనెగండ్ల, జూలై, 17, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రోజురోజుకు తాగునీటి కష్టాలు తీవ్రమవుతున్నాయి. మధ్యహ్నభోజనం సమయంలో విద్యార్థులకు సరిపడ తాగునీటి కోళాయిలు లేక పోవడంతో భోజనం చేసిన విద్యార్థులు దాహంతో పాఠశాల ఆరుబయట ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంక్‌ను ఆశ్రయిస్తున్నారు. పాఠశాల నుంచి ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారి దాటి ఆరుబయటకు తాగునీటి కోసం విద్యార్థులు వస్తున్నారు. దాహర్తి సమయంలో అతృతతో రోడ్డు దాటే సమయంలో ఏదేని ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేక పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి 10 తరగతి వరకు 1750 విద్యార్థులు ఉన్నారు. వారి తాగునీటి కోసం విద్యాశాఖ అధికారులు కేవలం 15 కోళాయిలు ఏర్పాటు చేశారు. ఇందులో కొన్ని కోళాయిలు పని చేయడం లేదు. మిలిగిన కోళాయిలకు తాగునీటి కోసం పేట్లలను క్లీన్ చేసుకునేందుకు బాలికలు గుమి కూడటంతో ఇక చేసేది లేక మగ పిల్లలు ఆరుబయట ఉన్న నీటి ట్యాంక్‌లను ఆశ్రయిస్తున్నారు. అక్కడే నీరు తాగి భోజనం ప్లేట్‌ను క్లీన్ చేసుకొని పాఠశాలకు వెలుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి విద్యార్థులు భోజనం సమయంలో తాగునీటి కోసం ఆరుబయటకు రాకుండా పాఠశాలలో మరిన్ని కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయండి

: మాజీ యం.ఎల్.ఏ కంగాటి శ్రీదేవి

**క్రిష్ణగిరి, జూలై17, ప్రభాతవార్త :**



చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడానికి చేసిన అబద్దపు హామీలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని పత్తికొండ మాజీ యం.ఎల్.ఏ కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం రోజు మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో వైసీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశం లో వైసీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కంగాటి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్.పి.టి.సి కె.యి సుభాషిణి పాల్గోని ప్రసగించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకివచ్చి సంవత్సరం దాటిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయలేదన్నారు. బాబుగ్యారెంటీ మోసం గ్యారంటీతో చేసిన మోసాలను ప్రజలకువివరించాల న్నారు. అమలు చేయలేని హమీలు ఇచ్చి అదికారంలోకి వచ్చిన వెంటనే మరిచిపోవడం ఆయన నైజమన్నారు. రెడ్‌బుక్ పాలనతో నాయకులను ఇబ్బంది పెడుతూ అక్రమ కేసులు బనాయిస్తూ అధికారం చలాయిస్తున్నాడన్నారు. మీరు అధికారంలోకి రావడానికి కూటమి పేరుతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశు ప్రజలను మోసంచేశాడన్నారు . మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు, కటారుకొండ మాధవరావు, యూత్ కన్వీనర్ తాపల కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణాపురంసుభాశు, అమకతాడు బాలు, మధుసూధన నాయుడు, కంభాలపాడు క్రిష్ణమూర్తి, చిట్యాల బోయరాముడు, చుంచు ఎర్రగుడిభీమిరెడ్డి ,కోయిల కొండ గోవిందరాజులు, క్రిష్ణగిరి జయరామిరెడ్డి, కోదురు నారయణ, బాలమద్ది పాల్గోన్నారు,

# అసాంఘీకాలపై ప్రత్యేక డ్రోన్ల నిఘా

**రుద్రవరం, జూలై 17, ప్రభాతవార్తః**



అసాంఘీ కార్యకలాపాలపై ఇక నుంచి ప్రత్యేక డ్రోన్‌తో నిఘా ఉండడం జరుగుతుందని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారి, ఆళ్లగడ్డ డివిజన్ ఉన్నతాధికారుల అదేశాల మేరకు అసాంఘీక కార్యక్రమాలైన మద్యం, గుట్కాలను బహిరంగ ప్రదేశాల్లో సేవించడంపైన ప్రత్యేకంగా డ్రోన్లను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈసందరర్భంగా ఎస్ఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అసాంఘీక కార్య క్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మద్యం సేవించడం గ్రామాలకు శివారుప్రాంతాల్లో రైతుల పొలం ప్రాంతాల్లో మద్యం సేవించి అటు ప్రజలకు ఇటు రైతులకు ఇబ్బంది కలగజేస్తే అలాంటివారిని గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక డ్రోన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసాంఘీ కార్యక్రమాలకు ఏవరైనా పాల్పడుతూ పోలీసుల డ్రోన్ కెమెరాకు చిక్కితే అటువంటివారిని వదలిపెట్టె ప్రసక్తి లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**వెలుగోడు, జూలై17, ప్రభాతవార్త:**

వెలుగోడు మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఏవైన దీర్ఘకాలి సమస్యలు ఉంటే నంద్యాల డివిజన్‌లో నిర్వహించే ప్రత్యే విద్యుత్ అదాలత్ వేదిక యందు పరిష్కరించుకోవాలని వెలుగోడు ఏఈ రవీంద్రనాయక్ పేర్కొన్నారు. అయన గురువారం ఓ ప్రకటన ద్వారా వివరిస్తూ నంద్యాల డివిజన్ పరిధిలోని వెలుగోడు, నంద్యాల రూరల్, మహానంది, బండిఅత్మకూరు, పాణ్యం, గడివేముల మండాలకు సంబందించి విద్యుత్తు వినియోగదారులకు ఈ నెల 19వతేది శనివారం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర కార్యాలయం, పవర్ హౌస్ కాంపౌండ్ టెక్కె యందు ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులకు ఏవైన విద్యుత్తు పరంగా సమస్యలు ఉంటే అ రోజు ఉదయం 11గంట 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1గంట30 నిమిషాల వరకు వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీనివాస అంజనేయ మూర్తి, అర్ధిక సభ్యులుగా మధు కుమార్, స్వతంత్ర సభ్యులుగా విజయలక్ష్మీ వారి అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ప్రత్యేక విద్యుత్తు అదాలత్‌కు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పందికోన రిజర్వాయర్ నుంచి కాలువలకు నీరు విడుదల

– పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు, ప్రజలు

**దేవనకొండ, జూలై17, ప్రభాతవార్త;**



పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు పందికోన రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ కాలువలకు గురువారం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలేగారి రామానాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, దేవనకొండ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ నుంచి కాలువలకు నీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి అవసరాల కోసం నీరు ఉపయోగ పడతాయన్నారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, పత్తికొండ మండల కన్వీనర్ కడవల సుధాకర్, ఏఈ మల్లికార్జున, జేఈఈలు మౌనిక, కన్యాకుమారి, టీడీపీ నాయకులు రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, గిడ్డయ్యగౌడ్, నాగరాజుగౌడ్, రాజుగోపాల్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంకు స్వాగతం పలికిన ఏపీఎస్‌ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్

**ఆలూరు, జూలై17, ప్రభాతవార్త;**



నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడిని గురువారం కర్నూలు విమానాశ్రయంలో ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ నాగరాజు స్వాగతం పలికారు. సీఎంను పార్టీ ముఖ్యనేతలు కలిసి పలు సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# ఆర్టీసీ మరుగుదొడ్లను ప్రారంభించిన మేనేజర్

**మంత్రాలయం, జూలై17, ప్రభాతవార్త;**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం ఆర్టీసీ బస్టాండులో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆర్టీసీ అధికారులు గురువారం ప్రారంభించారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటినాయుడు, అసిస్టెంట్ మేనేజర్ యల్లప్ప ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. మంత్రాలయం పుణ్యక్షేత్రానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారని, భక్తులకు, ప్రయాణికులకు ఈ శౌచాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని డిపో మేనేజర్ తెలిపారు. డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ నటరాజు, బస్టాండు ఇన్‌చార్జి భాస్కర్, కాంట్రాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

# 20న అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, జూలై17, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ 3వ రోడ్డులోని సంస్కృతి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటలకు అవోపా (ఆవర్యవైశ్య అఫీషీంల్స అండ్ ప్రొఫెషనల్స్) మరియు వామ్ (ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ) సంయుక్త ఆధధవర్యంలో ఉచిత రక్తనాళా వైద్యశిబిరం, కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాకుబాళ్ నగేష్, అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. గురువారం వారు అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారికి రూ.4500 విలువ గల రక్తనాళాల పరీక్షలు, కన్సల్టింగ్ సర్వీసులు, అర్హులైన వారికి డాక్టర్ల సలహా మేరకు ఉచిత కంటి శుక్లం ఆపరేషన్లు, నంద్యాల శాంతిరాం ఆసుపత్రి, ఎన్‌టీఆర్ వైద్యసేవ సహకారాలతో చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలోనే వసతి, భోజనం, మందులు, రానుపోను రవాణణ సౌకర్యం రోగులకు ఉచితంగా కల్పిస్తామన్ననరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 7337321810 (రక్త నాళాల క్యాంపుకు సంబంధించి), 9980269662 (కంటి సమస్యలకు సంబంధించి) నంబర్లను సంప్రదించాలన్నారు.

# మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో పైసా వసూల్

**పత్తికొండ, జూలై 17, ప్రభాతవార్త:**




పట్టణంలోని సబ్‌రిజిష్టర్ కార్యాలయంలో మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం వచ్చిన వారితో సీనియర్ అసిస్టెంట్, అటెండర్ పైసా వసూల్ చేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలంటే రూ.500 నుండి 1000ల వరకు సర్టిఫికెట్లో అన్ని సక్రమంగా ఉన్న రెండు మూడు సార్లు విచారణ పేరుతో తిప్పి చివరికి చల్లని చావు కబురులాగా చేయి తడిపితే సర్టిఫికెట్ ఇవ్వడం ఇక్కడ మామూలు అయిందని లేకుంటే సర్టిఫికెట్లు జారీ చేయరని తెలిసింది. సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సిఎస్ డాక్యుమెంట్లు అమ్మడానికి ప్రభుత్వ భవనం ప్రైవేట్ సంస్థ వాళ్ళకు భవనం ఎలా ఇస్తారని చర్చించుకుంటున్నారు. ప్రజలకు భూమి దారులకు డాక్యుమెంట్లు వస్తే లేవని చెబుతూ ఇలాంటి ప్రైవేట్ ససంస్థలకు ప్రభుత్వ పాత కార్యాలయం ఇచ్చిన సిఎస్ పాయింట్ ప్రైవేట్ సంస్థకు ప్రభుత్వ భవనం అద్దె ఇచ్చినట్లు చెబుతున్న అద్దె డబ్బులు ఏ ఖాతాలో వేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. సబ్‌రిజిష్టార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి వెంటనే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# 22న డీఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేద్దాం

– రాష్ట్ర డీఈఎఫ్ ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పిలుపు

**ఆదోనిలీగల్, జూలై17, ప్రభాతవార్త;**



ఈనెల 22వ తేదీన జరిగే డీఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేద్దామని రాష్ట్ర డీఈఎఫ్ ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేలా, సాధికారతే లక్ష్యంగా, కర్నూలులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరగబోయే దివ్యాంగుల సాధికారత ఫోరం (డీఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. జై దివ్యాంగ్ జైజై దివ్యాంగ్ జై బోలో భారత్‌మాతాకి జై అని నినదించారు.

# నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**రుద్రవరం, జూలై 17, ప్రభాతవార్తః**




నిషేధ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈసందరభంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అయాగ్రామాల్లో వున్న పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో పాన్‌పరాగ్, సౌభాగ్యపేడరంగు, గుట్కా విక్రయాలపై నిషేధాన్ని అమలు చేస్తు పోలీస్ సిబ్బందితో తనిఖీ నిర్వహించామన్నారు. నిషేధిత ఉత్పత్తులు విక్రయించే దుకాణాదారులు వద్ద దొరికితే అటువంటి దుకాణాలపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు. ప్రభుత్వ అదేశాలను ఉల్లంఘీస్తే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ఎఎస్ఐ భూపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల నాయకులను విమర్శించడం సరికాదు

**ఆళ్లగడ్డ, జూలై 17, ప్రభాతవార్తః**



మాలల సంక్షేమ సంఘం జాతీయ నాయకుడు రామోజీ ఇమ్మానియేల్‌పై జమ్ములమడుగు బిజెపి తాలూక అధ్యక్షుడు కొండయ్య విమర్శలు చేయడం సరికాదని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ మాలల సంక్షేమ సంఘం నాయకుడు లక్ష్మయ్య, జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాష, అఖీల భారత రజక సంఘం నాయకుడు అమడాల రమణ, హ్యూమన్ రైట్స్ మూమెంట్ ఫర్ జస్టిస్ నాయకుడు ఖాజీ, గౌస్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఐకాస కార్యాలయం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి తరుపున ఎన్నోపోరాటాలు చేసిన మాలల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రామోజీ ఇమ్మానియేల్‌ను ఎలాంటి అధారాలు లేకుండా నిరాధార అరోపణలు చేస్తు ఒక రాజకీయ నాయకుని విమర్శించినట్లు తగదన్నారు. రాజకీయ నాయకుడికి ప్రజా సంఘాల నాయకులకు ముందు తేడా తెలుసుకోమని సూచించారు. అనుచిత వ్యాఖ్యాలుచేసిన కొండయ్యాపై పోలీసులు తక్షణమే స్పందించి అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జాతీయస్థాయిలో ఉన్న ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృదం చేస్తామని వారు హెచ్చరించారు

# వానల్లేక .. వాడుపడుతున్న పంటలు

**– అన్నదాత కన్న కలలు ఆవిరేనా..?**
**– వరుణ దేవుడా.. కరుణించవా..!**

**కోడుమూరు,జులై 17, ప్రభాతవార్త ః**
ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే వరుణదేవుడు కరుణచూపాడని .. గంపెడు ఆశలతో అన్నదాత పంటల సాగుకు దిగింది. అయితే ఆ ఆశలపై నమ్ముకున్న కలలు నేడు ఆవిరయ్యే పరస్థితులు కనిపించడంతో అన్నదాత గుండె చెరువయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలో కురిసిన వానలకు రైతులంతా ఎంతో ఆతృతతో వివిధ పంటలను సాగు చేసుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సాధారణ సాగు కంటే అధికంగా పంటలను సాగు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే రైతులు సాగు చేసుకున్న పంటలకు తీవ్ర వర్షాబావం తలెత్తడంతో సాగు చేసుకున్న పంటలన్నీ వాడు పడుతున్నాయి. ఈ ప్రాంతంలో రైతులంతా వర్షాధారం కిందే పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇక్కడ నీటి పారుదల సౌకర్యాలు ఉన్నప్పటికీ వాటి నుంచి ఏనాడు ఆశించిన పంటలను సాధించిన దాఖలాలు లేవనే చెప్పాలి. అందుకే ఇక్కడి రైతులంతా వర్షాధారంనే నమ్ముకొని పంటలను సాగు చేసుకుంటున్నారు. కోడుమూరు మండలంలో గత ఏడాదిలో సాగు చేసుకున్న పత్తి పంటలు నుంచి ఆశించిన మేరకు దిగుబడులు రాక నష్ట పోయిన విషయం విదితమే. అందుకే ఈ ఏడాదైనా అదే పంట నుంచే దిగుబడులు సాధించాలనుకొని ఇక్కడి రైతులంతా పత్తి పంటలను విరివిగా సాగు చేసుకున్నారు. వీటితో పాటు కొర్ర,ఆముదం,కంది పంటలను సాగు చేశారు. ఈ పంటలకు తొలుత కురిసిన వానలకు పైర్ల ఎదుగుదల బాగుందనే ఆశలు రైతుల్లో చిగురించాయి. ఈ ఎదుగుదలను చూసి రైతులంతా పంటల సాగుకు భారీగా పెట్టుబడులు కూడా పెట్టారు. ఇలాంటి పరిస్థితులల్లో వరుణదేవుడు ముఖం చాటేయ్యడంతో అన్నదాత కన్న కలలు ఆవిరేలా కనిపించడంతో వారిని కుంగదీస్తోంది. గంపెడు ఆశలతో సాగుకు దిగిన అన్నదాతకు మళ్లీ కన్నీల్లేనా .. అనే పరిస్థితులు నెలకొనడంతో దిగాలు చెందుతున్నారు. వరుస కరువు కాటకాలను ఎదుర్కొనే రైతులకు ఈ ఏడాది వాటి నుంచి తప్పుకొంటామనే కోటి ఆశలతో కురిసిన వానలకు వారి కలలు ఫలిస్తాయని అనుకున్న సమయంలో మళ్లీ మొదటకే వచ్చిందనే రీతిలో వర్షాబావం తలెత్తడంతో ఆశలు ఆగమ్యగోచరంగా తయారయ్యేలా కనిపిస్తున్నాయనేది స్పష్టం అవుతోంది.



**వాన దేవుడు కరుణించాలని పూజలు ః**
కురవని వానల కోసం ఆయా గ్రామాలల్లో రైతులు ఆయా దేవాలయాలల్లో దేవ దేవుళ్లకు మొక్కు బడులు,విశేషంగా పూజలు చేస్తున్నారు. వీటిల్లో భాగాంగానే కోడుమూరు పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భాగ్యరత్నతో పాటు పాలకవర్గం సభ్యులతో వానల కోసం ప్రజలంతా బాట మారెమ్మకు విశేషంగా పూజలు గావించారు.

# కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు గౌరవం కాపాడండి

**- కూటమి ప్రభుత్వంలో బిజెపి రావాల్సిన వాటా వచ్చేలా చూడండి**
**- స్థానిక సంస్థల్లో బిజెపికి రావాల్సిన మా కోటా కేటాయించండి**
**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందించిన అభిరుచి మధు**



**నంద్యాల, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధిః** కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు గౌరవం, టిడిపి నేతలు ఇచ్చేవిధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు వినతిపత్రం ఇచ్చారు. నంద్యాల జిల్లా నందికోట్కూరు నియోజకవర్గ మల్యాల ఎత్తిపోతల జలహారతి కార్యక్రమానికి విచే ్చసిన ముఖ్యమంత్రిని బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బిజెపి నాయకులు ఎంతో సహకరించారని కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు గౌరవం ఇచ్చేవిధంగా చూడాలని కోరారు. ఎన్నికల సమయం నుంచి స్థానిక నేతలు బిజెపి నాయకులను విస్మరిస్తు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు పిలువకుండా ఉన్నారని అన్ని కార్యక్రమాల్లో బిజెపి భాగస్వామ్యం ఉండేలా చూడాని కోరారు. స్థానిక సంస ్థల్లో బిజెపి రావాల్సిన సీట్ల కోటా కేటాయించాలని కోరారు. జిల్లాలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బిజెపి నాయకులను విస్మరించకుండా సూచనలు ఇవ్వాలని కోరారు. బిజెపి నాయకులకు గుర్తింపు గౌరవానికి భంగం కలుగకుండా చూస్తానన్నారు.

## లక్ష్మినరసింహాస్వామి ప్రారంభోత్సవం సందర్బంగా.. సిఐ, రాంకో ప్రతినిధులు పరిశీలన



**కొలిమిగుండ్ల, జూలై 17, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మినరసింహాస్వామి దేవాలయం పునఃరుద్దరణ కార్యక్రమంలో 28-07-2025న ప్రారంభోత్స్వవ కార్యక్రమం ఉన్నందున గురువారం రోజు సిఐ రమేష్‌బాబు, రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ సిబ్బందితో కలిసి శ్రీలక్ష్మినరసింహాస్వామి దేవాలయం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రారంభోత ్సవం నాడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రాంకో సిమెంటు ఫ్యాక్టరీ సిబ్బందికి మరియు ప్రతినిధులకు సూచనలు సలహాలు సిఐ రమేష్ బాబు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యం

**: కౌన్సిలర్ వెల్లల్ల లలితమ్మ.**

**ఆదోని జులై 17 ప్రభాతవార్త :**
35వ వార్డులో ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా వార్డ్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పనిచేస్తున్నారు. వార్డ్ లో నీటి సమస్య ఉందని కాలనీవాసులు తెలపడంతో రిపేరులో ఉన్న పైపులైను గురువారం పైప్ లైన్లను రిపేరి చేయించి నీటి సమస్య పరిష్కారం చూపించారని అదేవిధంగా గత రెండు రోజుల క్రితం కాలనిలో రోడ్లు బాగా లేకపోవడంతో కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సొంత నిధులతో గ్రావెల్ వేయించి. ప్రజా సమస్యలను పరిష్కరించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించడంతో కాలనీవాసులు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు




## వెల్దుర్తిలో ఎరువుల దుకాణాల తనిఖీలు

**వెల్దుర్తి, జులై17, ప్రభాతవార్త**
వెల్దుర్తి పట్టణంలోని ఎరువులు,పురుగుల మందులు,విత్తనాల దుకాణాలను గురువారం ఏఓ అక్బర్‌బాష ఆధ్వర్యంలో గుంటూరు కమీషనర్ కార్యాలయం ఏడిఏ కె.ఐ.సుదర్శన్‌రాజు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పై యు.వెంకటప్రసాద్,పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్‌తో కలిసి తనిఖీలు చేపట్టారు.దుకాణాలలో స్టాకుబోర్డులు, లైసెన్స్‌లు, అనుమతిపత్రాలాలను వారు పరిశీలించారు. గోడౌన్‌లలో ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీ చేయడం జరిగింది.శ్రీలక్ష్మీదత్త వెంకటేశ్వరఫర్టిలైజర్స్,శ్రీసాయిక్రిష్ణ ఫర్టిలైజర్స్, ధరణి ఫర్టిలైజర్స్,శ్రీసాయిక్రిష్ణఫర్టిలైజర్స్,ధరణి ఫర్టిలైజర్స్, రేణుకమాత ఆగ్రోఏజెన్సీస్ ఎరువుల దుకాణాలలో స్టాకు రిజిష్టర్, ఈపాస్ మిషన్ భౌతికనిల్వల వ్యత్యాసం ఉండడంతో 23మెట్రిక్ టన్నులు రూ.6లక్షల11 వేల విలువ గల ఎరువులను తగిన పత్రాలు చూపే వరకు తాత్కాలికంగా క్రయవిక్రయాలు నిపుదల చేయాలని ఆదేశించారు.అనుమతి లేని ఎరువులు,పురుగుల మందులు,విత్తనాలు రైతులకు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఎంఆర్‌పికి మించి అమ్మకాలు చేయరాదని దుకాణదారులకు హెచ్చరించారు. గుంటూరు ఏడిఏ కె.ఐ.సుదర్శన్ రాజు, విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పై వెంకటప్రసాద్,పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,ఏఓ అక్బర్‌బాష పాల్గొన్నారు.



# జ్వరంతో వచ్చి.. మహిళ మృతి..!



**: శ్రీ చక్ర ఆసుపత్రి ఫర్నిచర్ అద్దాలు ధ్వంసం**
**: పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన**
**: ఆందోళ పోస్ట్మాస్టర్ నివేదికపై తుది నిర్ణయం**

**కర్నూల్ హాస్పిటల్ జూలై 17 ప్రభాతవార్త :**
నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీ చక్ర హాస్పిటల్ నగరంలోని కల్లూరు ఎస్టేట్ కు సంబంధించిన మహిళ మృతి చెందినట్లు జ్వరంతో మంగళవారం శ్రీ చక్ర హాస్పిటల్ సంప్రదిస్తే సంబంధిత డ్యూటీ డాక్టర్ వైద్యం అందించి మామూలు జ్వరమేనని ఇంటికి మందులు రాసిస్తానని స్థానికంగా ఉన్న వైద్యులతో వైద్యం చేపించుకోండి అన్నారు. అనితకు బుధవారం రాత్రి 11:30 సమయంలో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తిరిగి మళ్ళీ శ్రీ చక్ర ప్రైవేట్ వైద్యశా లను అనిత భర్త నాగ ప్రసాద్ ఆచారి ఆశ్రయించరు. ఆ సమయంలో ఉన్న వైద్యులు వెంటనే వెంటనే అడ్మిట్ చేసుకోకుండా తాము మంగళవారం రోజు ఇచ్చిన వైద్యానికి సంబంధించిన ఓపి తీసుకురమ్మని కాలయాపన చేయడం వల్లే అనిత(21) చనిపోయిందని మృతురాలి బంధుమిత్రులు ఆరోపిస్తున్నారు. కాలయాపన అనంతరం అనితను పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు అనిత(21) చావుకు హాస్పటల్ నిర్లక్ష్యమే కారణమని మృతురాలి భర్త మృతురాలి అమ్మానాన్న బంధుమిత్రులు శ్రీ చక్ర హాస్పిటల్ పై దాడి చేసి అద్దాలు ఫర్నిచర్ ను పగలగొట్టి ఆందోళనకు దిగారు. మంగళవార హాస్పటల్ కు వైద్యం కోసం వచ్చినప్పుడు మందుల చీటీలో ఉన్న మందులు ఇవ్వకుండా ఇతర కంపెనీ నాణ్యతలేని మందులను ఇచ్చారన్నారు. నాణ్యత కలిగిన మందుల ద్వారా వైద్యం అందించి ఉంటే అనిత (21)బతికి ఉండేదని ఆక్రోశించారు. ఆవేదనతో హాస్పటల్ పై దాడి చేశారు. ఆస్పత్రి సిబ్బంది సంబంధిత పోలీస్ శాఖను ఆశ్రయించగా డీఎస్పీ తో సహా ఆసుపత్రి దగ్గరకు చేరుకున్నారు. ఆక్రోషంతో ఆవేదన చెందుతున్న మృతురాలి బంధుమిత్రులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి అల్లరిని అదుపు చేశారు. పూర్వపరాలు ఏవైనా దేనివల్ల అనిత(21) చనిపోయింది అనే కారణం తెలియాలంటే



పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే తేలుతుందని మృతురాలి భర్త తల్లిదండ్రి బంధుమిత్రులు వేచి చూస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బంది అనితను వెంటనే అడ్మిట్ చేసుకొని సీఆర్పీ ఇచ్చి తన సమస్యను పరీక్షల ద్వారా గుర్తించి తగిన నాణ్యమైన వైద్యం అందించి ఉంటే బతికి ఉండేది అంటున్నారు. ఏది ఏమైనా అనితకు జరిగినట్లు మరొకరికి జరగకుండా ఉండాలని అనితకు కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని అనిత భర్త తల్లిదండ్రులు బంధుమిత్రులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించగా శ్రీ చక్ర హాస్పిటల్ లో అందరూ క్వాలిఫైడ్ వైద్యులే ఉన్నారని తెలిపారు తాము అందించిన వైద్యంలో ఎటువంటి లోపం లేదని మేము రాసి ఇచ్చిన మందుల పత్రంలో ఏవైనా లోపాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు కాబట్టి ఎవరి దగ్గరికైనా వెళ్లి ఆ మందులను పరీక్షించి ఆ మందులలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే హోటల్ యాజమాన్యం ఏ శిక్షకైనా తలవంచుతానన్నారు. ప్రాణాపాయంలో ఉన్న ప్రజలకు సేవ చేస్తున్న డాక్టర్లపై ఆస్పత్రి పై దాడి చేయడం మంచి పద్ధతి కాదని ఇటువంటి వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# టిడిపి ఆఫీసులో ఆలూరు నియోజకవర్గం నాయకుల సమావేశం

**కర్నూల్ హాస్పిటల్ జూలై 17 ప్రభాతవార్త :**
కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన అలూరు అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం ఈ రోజు తేది 17.07.2025న సాయంత్రం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు కర్నూలు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు, ఎం.పి శ్రీ బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.సి శ్రీ బి.టి.నాయుడు, అలూరు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు శ్రీ పూల నాగరాజు ముఖ్యులుగా హాజరుకావడమైనది.సమావేశంలో వీరు మాట్లాడుతూ సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం మరింత మమ్మరంగా సమిష్టిగా నిర్వహించాలని సూచించడం జరిగింది. కార్యక్రమానికి 2024 అలూరు నియోజకవర్గం పార్టీ అభ్యర్ధి బి.వీరభద్ర గౌడ్, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ,



నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు వైకుంటం జ్యోతి, వైకుంటం శివ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్ (ఆలూరు), విజయ భాస్కర్ గౌడ్ (దేవనకొండ), గుమ్మనూరు సుధాకర్ (హాలహర్వి), పరమా రెడ్డి (ఆస్పరి), టి.టిప్పయ్య (హోళగుంద), క్లస్టర్ ఇంచార్జీలు జి.వీరేష్ (క్లస్టర్ 2) ప్రహలాద రెడ్డి (క్లస్టర్ 3), ఐ.మీనాక్షి నాయుడు (క్లస్టర్ 4), సి.ఎస్.నారాయణ రెడ్డి (క్లస్టర్ 5), రాజశేఖర్ (క్లస్టర్ 6), పి.వెంకటేశ్వర చౌదరి (క్లస్టర్ 7), కె.నర్సి రెడ్డి (క్లస్టర్ 8), బి.పెద్ద రంగన్న (క్లస్టర్ 9) మొదలగు వారు పాల్గొన్నారు.

# నంద్యాల మార్కెట్ కార్యాలయంలో పవన్ పోటో ఎక్కడ?

**నంద్యాల, జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా కేంద్రమైన నంద్యాల మార్కెట్ యాడ చైర్మన్ కార్యాలయం రాష్ట్రఉపముఖ్యమంత్రి పసవన్ కళ్యాణ్ పోటో ఎక్కడ అంటు జనసేనాని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వం కార్యాలయాల్లో చంద్రబాబు పోటోతో పాటు పవన్‌కళ్యాణ్ పోటో ఉండాలని ప్రభుత్వం నుండి కచ్చితమైన అదేశాలు ఉన్నాయి.దీనితో అన్ని కార్యాలయాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ పోటో ఖచ్చితము ఏర్నాటు చేశారు.కాని నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ కార్యాలయంలో సియం ఉంది కాని ఉపముఖ్యమంత్రి పోటో లేదు. సియం అదేశాలను కూడా ఇక్కడ లెక్క చేయలేదని జనము అనుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరము కాలం గడిచింది.ఇంత వరకుఅక్కడ ఉపముఖ్యమంత్రి పోటో ఏర్పాటు చేయక పోవడము పలువిమర్శలకు దారి తీస్తోంది. మార్కెట్ య3డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారము చేసి దాదాపు రెండు మాసాలు అయిన కూడా చైర్మన్ గుంటుపల్లె హరిబాబు డిప్యుటి చైర్మన్ పవన్‌కళ్యాణ్ ఉన్నారనే విషయము మరిచారా? లేక ఎందుకులే మన పెద్దయన పోటో ఉంటేచాలు అని అనుకుంటున్నారా; అసలు జనసేన నాయకులున్నారారని మరచారా? నాయకులారా కాస్త జనసేన పార్టిని కూడా గుర్తు పెట్టుకోండాసారూ? నంద్యాల మార్కెట్ చైర్మన్





గుంటుపల్లె హరిబాబుకు అఫీసు సిబ్బందికి డిప్యుటిసియం పవన్‌కళ్యాణ్ ను గౌరవించలేదనడానికి ఇదే నిదర్శణము ఇక్కడున్న రెండుచాంబర్‌ల్లో డిప్యుటి సియం పోటో కనించదు. జనసేన పార్టి నాయకులకి ఇంత వరకు వారి దృష్టికి రాలేదేమో ఒక సారి జనసేన నాయకులు మార్కెటన యాడు అఫీసును సందిర్శిస్తే సదరు దృశ్యాలుకనిపిస్తాయి .అయితే యాడు కమిటో జనసేనపార్టికి డైరెక్టర్లు పదవ ఇచ్చారు కదా అయన దీనిపై ఎందుకు స్పందించలేదనేది వేలకోట్లు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇకనైనా జనసేనా నాయకులారా మీరు ఒక్క సారి మార్కెట్ యాడు చైర్మన్ కార్యాలయంకు వెల్లి తనికీ చేయ్యంఇ మీ నాయకుడి పోటో ఉందో లేదో మీకు ఇట్లే అర్థము అవుతుంది.

## ఉరుకుంద ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

**– హుండీ ఎక్కింపు ద్వారా రూ.1,12,02,820 ఆదాయం**

**కౌతాళం, జూలై17, ప్రభాతవార్త;**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి దేవాలయంలో గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి మేడెపల్లి విజయరాజు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో హుండీ ద్వారా రూ.1,12,02,820 నగదు, బంగారం 68 గ్రాముల 800 మి.గ్రా., సిల్వర్ 13కేజీల 720 గ్రాములు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయంతో ఆలయంలో అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణాధికారి ఎస్.వెంకటేష్, ఆదోని దేవస్థ పర్యవేక్షకులు, యూనియన్ బ్యాంకు అధికారులు, ఈరన్నస్వామి వారి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వన్నార్ గేటు ఎత్తి నీటి విడుదల



**వెలుగోడు,జూలై17,ప్రభాతవార్త**
వెలుగోడు తెలుగుగంగ జలాశయ అంతర్భాగమైన వన్నార్ తూము గేటును శ్రీశైల నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి గురువారం సాయంత్రం గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు జలాశయ అంతర్భాగమైన పిల్ల కాలువ, వన్నార్ తూము గేటు ఎత్తి 30 క్యూసెక్కుల నీటిని వెలుగోడు, బోయరేవుల, గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామల రైతులకు సాగు నీరు కోసం విడుదల చేయడం జరిగిందన్నారు. కావున రైతులు నీటి వృధా చేయకుండా వాడుకోవాలన్నారు. జలాశయంలోకి బానకచెర్ల లింక్ చానల్ నుంచి 13వేల క్యూసెక్కుల నీరు జలాశయంలో చేరుతుందని,ప్రస్తుతం జలాశయంలో 861.350 అడుగుల వద్ద 13.443 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. జలాశయం నుంచి చెన్నై ప్రధాన్ కాల్వ ద్వారా 5000 క్యూసెక్కుల,వన్ ఎల్ తూము నుంచి 30 క్యూసెక్కుల, వన్నార్ తూము నుంచి 30 క్యూసెక్కుల, అలాగే అత్మకూరు, వెలుగోడు, నంద్యాలకు త్రాగునీరు కోసం 20 క్యూసెక్కుల నీటి దిగువకు వదులుతున్నట్లు గంగ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల, పట్టణ అధ్యక్షులు ముల్లా అబ్దుల్ కలాం, మోమిన్ అబ్దుల్ రసూల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్, ఎల్లాల కృష్ణుడు, రఘుస్వామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్ చౌదరి, సయ ్యద్, శ్రీనివాసరెడ్డి, బోయరేవుల సూర్యనారాయణరెడ్డి, నాగశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## నేడు తుమ్మలపెంటకు మంత్రి బీసీ రాక

**కొలిమిగుండ్ల, జూలై 17, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామానికి మన రాష్ట్ర ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబు నాయుడు అదేశానుసారం శుక్రవారం తుమ్మలపెంట గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు నేడు గ్రామంలో పర్యటించి సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడానికి తుమ్మలపెంట గ్రామానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వస్తున్నట్లు టిడిపి మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి తెలిపారు.

## రైలు నుంచి జారి పడి యువకుడు మృతి



**ఆదోనిలీగల్, జూలై17, ప్రభాతవార్త;**
ఆదోని-ఇస్వీ రైల్వే స్టేషన్ల మధ్య కి.మీ. నంబర్ 497/13-15 వద్ద గుర్తు తెలియని యువకుడు రైలు నుంచి కింద పడి మృతిచెందినట్లు ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి కింద పడి రక్తపు గాయాలతో మృతిచెందినట్లు తెలుస్తోందన్నారు. మృతుడికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. ఎడమ చేతిపై గుజరాతి భాషలో పచ్చబొట్టు ఉందని, ప్రిళ్లనగోవి గుర్తు ఉందన్నారు. ఎవరైనా తెలిసిన వారు రైలే ్వ పోలీసులను సంప్రదించాలన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

## సీఎంకు వినతి పత్రం అందించిన నాగేశ్వరరావు యాదవ్

**కర్నూల్ హాస్పిటల్ జూలై 17 ప్రభాతవార్త :**
ఈరోజు ఓర్వకల్ విమానాశ్రయంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని కలిసి కర్నూలు డీసీఎంఎస్ కు ఎరువులు సక్రమంగా అందుబాటులో ఉంచాల ని మార్క్‌ఫెడ్ వారిని అదేషించాలని అలాగే దీదిలీళీ కర్నూలు నూతన భవనం నిర్మించుటకు నిధులు కేటాయించాలని వినతి పత్రం ఇచ్చిన దీదిలీళీ చైర్మన్ శ్రీ నాగేశ్వర్ రావు యాదవ్ గారు.సానుకులంగా స్పందించిన ముక్యమంత్రి కలెక్టర్ కు ఎరువులు రైతులకు ఇబ్బంది లేకుండా వారికి కేటాయించాలని ఆదేశించారు

